



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 5 డిసెంబర్ 2025 పేజీలు 8


# విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలు



**భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని, విద్యను మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని బోధించాలని, సంస్కారవంతమైన భారతీయులుగా తయారు చేయాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం భారత మాజీ ఉపరాష్ట్రపతి రుద్రవరంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కృష్ణ తరంగ్, అంతర కళాశాల 2

## త్వరలో అందుబాటులోకి...

# మరో 7 కొత్త ఇసుక రీచ్‌లు!



**ప్రస్తుతం 9 రీచ్‌లలో**

**7.27 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక**

**అత్యంత పారదర్శకంగా**

**ఇసుక విధానం అమలు**

**ఉల్లంఘనలు జరక్కుండా**

**కట్టుదిట్టమైన పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ** 2

# పంచాయతీరాజ్ బలోపేతానికి చర్యలు

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**





గన్నవరం

**మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన మొత్తం 77 డిడిఓ కార్యాలయాలయ భవనాలను లాంచనంగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ సచివాలయ-3 లో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం డి డి ఓ, డిఎల్పిఓ, ఏపీఓ, సిబ్బంది గదులను పరిశీలించారు. తదనంతరం డి డి ఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ప్రారంభించిన డి డి ఓ కార్యాలయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వారికి సంబంధించిన వివిధ రకాల పనుల కోసం మిగతా 2లో



# లాంచనంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

**పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి డివిజనల్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు ఎంతగానో తోడ్పడతాయి..**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి డివిజనల్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన మొత్తం 77 డిడిఓ కార్యాలయాలయ భవనాలను లాంచ నంగా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భా గంగా జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామ సచివాలయ పై భాగంలో నూతనంగా మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## లాంచనంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

నిర్మించిన డివి జనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, పెడ న శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఎంజీఎన్ఆర్ ఇజీఎస్ అదనపు కమిషనర్ శివప్రసాద్ లతో కలిసి ప్రారం భించారు. అనంతరం వారు డి డి ఓ, డివిల్పి ఓ, ఏపీఓ, సిబ్బంది గదులను పరిశీలించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు డి డి ఓ కార్యాలయ ప్రాంగ ణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు, వారికి సంబంధించిన వివిధ రకాల పనుల కోసం జిల్లా కేంద్రానికి రాకుండా డివిజనల్ స్థాయిలో ఏర్పాటుచేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల వద్దకు రావాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అమలుపరుస్తున్న పలు రకాల సంక్షేమ అభివృద్ధి పథకాలపై డివిజనల్ స్థాయిలో డివిజనల్ అభి వృద్ధి అధికారులు సజావుగా పర్యవేక్షించాలన్నారు. వారికోసం రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేకించి డివిజనల్ అభివృద్ధి కార్యాలయ భవనాలను నూతనంగా నిర్మించడం ప్రజలకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ కార్యాలయంలో డిడిఓ తో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సహాయ ప్రాజెక్టు అధికారి, సంబంధిత అధికారుల సిబ్బందికి వసతి కల్పించడం జరిగింద న్నారు. అంతేకాకుండా డి డి ఓ కు కొన్ని విధులు కేటాయించారని అందు లో ముఖ్యంగా డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల వారి సమన్వ యంతో అభివృద్ధి సాధించాలన్నారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభు త్వ పథకాలను సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు. మండల పరిష త్ అభివృద్ధి అధికారులతో పాటు అన్ని విభాగాలపై పరిపాలనాపరమైన అధి కారాలు వారు కలిగి ఉంటారన్నారు. డివిజన్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామ సచివా లయం, వార్డు సచివాలయాలకు సంబంధించి అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం శాఖల వారితో తరచూ సమీక్షలు నిర్వహించి ప్రజలకు కావలసిన కనీస అవసరాలను అందించుటకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం సంతోషదాయకమన్నారు. ప్రజలకు అందుబా టులో డివిజనల్ అధికారుల కార్యాలయాలు ఏర్పాటు కావడం శుభ పరిణామం అన్నారు.డివిజనల్ స్థాయిలో ప్రభుత్వం చేపట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా అమలు అయ్యేందుకు ఒకే చోట డివిజనల్ అధికారుల కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో మార్గం సుగమయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, డిసి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా పరిషత్ సిఇఓ కె.కన్నమనాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డి ఎల్ డి ఓ జి పద్మ, డి ఎల్ పి ఓ రజావుల్లా, ఎంపీడీవో వెంకటేష్,తహసిల్దారు నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రాష్ట్ర మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కాటం మధుసూదన్, హెచ్పిఎస్ మాజీ చైర్మన్ సోమశేఖర్, స్థానిక నాయకులు శ్రీపతి చంద్రబాబు, కమ్మిని మధుసూదన్, బండి శివ, ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

### పంచాయతీరాజ్ బలోపేతానికి చర్యలు



జిల్లా కేంద్రానికి రాకుండా డివిజనల్ స్థాయిలో ఏర్పాటుచేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల వద్దకు రావాలన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ కార్యాలయంలో డిడిఓ తో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సహాయ ప్రా జెక్టు అధికారి, సంబంధిత అధికారుల సిబ్బందికి వసతి కల్పించడం జరిగింద న్నారు. అంతేకాకుండా డి డి ఓ కు కొన్ని విధులు కేటాయించారని అందు లో ముఖ్యంగా డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల వారి సమన్వ యంతో అభివృద్ధి సాధించాలన్నారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభు త్వ పథకాలను సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పాటు అన్ని విభాగాలపై పరిపాల నాపరమైన అధికారాలు వారు కలిగి ఉంటారన్నారు. డివిజన్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ సూచించారు. డిడిఓ కార్యాలయం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ పద్మజ, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ సర్నాల గంగారత్నం, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, టిడిపి నాయకులు సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలు

(మొదటిపేజీ తరువాయి)




యువజనోత్సవాలు – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ, విద్యా భ్యాసంతో పాటు ఉద్యోగాల భర్తీలో తెలుగు భాషను తప్పనిసరి చేయాలని, ఆ దిశగా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపట్టవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రజల కోసం చేసే పరిపాలనలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉత్తర ప్రత్యుత్తరాలలో పరిపాలన భాషగా తెలుగును ఉపయోగించాలని ఆకాంక్షించారు. మాతృమూర్తిని మాతృభాషను, మాతృదేశాన్ని మరువకూడదని చెబుతూ, తెలుగువారుగా అందరూ మాతృభాష పట్ల మొదట ఆసక్తి పెంచుకోవాలని, తర్వాతే దేశంలోని హిందీ వంటి ఇతర భాషలు, ఆంగ్ల భాషను నేర్చుకోవాలన్నారు. అవసరం మేరకే సాంకేతిక పరి జ్ఞానాన్ని ఉపయోగించాలని, పరిమితికి మించి ఉపయోగిస్తూ బానిసలుగా మారి సమయాన్ని వృధా చేసుకోవద్దని, ఆ సమయాన్ని లక్ష్యసాధనకు నైపుణ్య అభివృద్ధి కోసం ఉపయోగించాలని విద్యార్థులకు హితువు పలికారు. చదువుతో పాటు పాఠ్యేతర కార్యకలాపాలు కళలు, క్రీడలకు సమయం కేటాయించాలని, అవి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత దేశ సంపదని పేర్కొంటూ యువతలో తగిన సమయంలో స్ఫూర్తిని నింపి మార్గనిర్దేశం చేస్తే దేశానికి గొప్ప సంపదగా తయారవుతారని పేర్కొన్నారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన ఆకాంక్షించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, కృష్ణా విశ్వవిద్యాలయం, జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడిన విద్య సంస్థ అని పేర్కొంటూ విశ్వవిద్యాలయంలో కృష్ణ తరంగ్ అంతర కళాశాల యువజ నోత్సవాలు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడా నికి, పోటీ తత్వాన్ని ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. 2014 నుంచి ప్రతి సంవత్సరం తాను యువ కెరటాలు కార్యక్రమం నిర్వహిస్తూ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తు న్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని, ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి నాయకుడి నుంచి అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా ఎదిగిన క్రమం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడే తీరు ఎంతో హుందాతనంగా ఉంటుందని, అది నేటి రాజకీయవేత్తలు స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాతృభాష తెలుగులోనే పాలనాపర ప్రత్యుత్తరాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఉపరాష్ట్రపతితో తనకు ఉన్న నాటి రాజకీయ అనుబంధాలను ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు. అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చేసిన కృషి, జిల్లా చరిత్ర, తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన ప్రొఫెసర్ రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, విశ్వవిద్యాలయం రెక్టర్ బసవేశ్వరరావు, ప్రోగ్రా కన్వీనర్ దిలీప్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పీవీ గజేంద్రరావు, సోడిశెట్టి బాలాజీ తదితర కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మారు మోగిన దివ్య పడిపూజ

**నాగాయలంక మేజర్ న్యూస్** : నాగాయలంక గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన సన్నిధిలో, మోకా. నాగ ప్రసాద్ స్వామి 18వ పడి శబరిమల యాత్ర పురస్కరించుకొని గుంటుపల్లి. శ్రీనివాసరావు (శేకూరు గురుస్వామి) ఆధ్వర్యంలో 18 మెట్ల అయ్యప్ప స్వామి పడిపూజ మ హోత్సవం గౌరీ శంకర్ ఆర్కెస్ట్రా శ్రీను స్వామి ఆధ్వర్యంలో బజ్జీనా భజన కార్య క్రమం సుమధుర భక్తి పారవశ్యమతో స్వాములను ఆనంద పరవశ్యములో భక్తి భావనలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరుని అయ్యప్ప స్వామి నామ సంకీర్తనలతో బోలా శంకరుడు శివనామస్మరణలతో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని నా మ సంకీర్తనలతో బెజవాడ కనకదుర్గమ్మ తల్లి గీతాలతో గ్రామ దేవతల పూజ విధానంతో భజన కార్యక్రమానికి వచ్చిన భక్తులను, భక్తి భావనలు మయ మరిపించి శబరిగిరీసుడు అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి 18 మెట్ల పదు నెట్టబడి పూజ నవ హారతులతో అభిషేక కార్యక్రమాలు, విశేష అలంకారాలతో పరిమళ పుష్పాలతో పూజా ద్రవ్యాలతో నేయ్యి, తెనే విబూదా భిషేకములతో అయ్యప్ప స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిం చినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ గ్రామాల వద్ద నుండి వచ్చిన గురుస్వాములకు, అయ్యప్ప భక్తులకు ఫలహార ప్రసాదములు, భిక్ష ఏర్పాటు చేసినారు.

## విద్యార్థికి లాప్ టాప్ అందించిన ప్రిన్సిపాల్

**మొవ్వ మేజర్ న్యూస్:** వివిఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం బీకాం కంప్యూటర్ చదువుతున్న కలపాల కృపాకర్ కు వికలాంగుల సంక్షేమ శాఖ వారి ద్వారా లాప్టాప్ ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ మాధవి తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రము జరిగినటువంటి కార్యక్రమంలో ఈ ల్యాప్టాప్ ను ఉచితంగా ప్రభుత్వం వారి ద్వారా ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నూతన జిఎస్ డబ్ల్యు ఎస్ అధికారి ఎలీషారావుకు సిబ్బంది పరిచయ సమావేశం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో, గుడ్ల వల్లేరు మండలంలో పనిచేస్తున్న అందరు గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచా యతీ కార్యదర్శులు, విఆర్వోలకు సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు మండల జిఎస్ డబ్ల్యు ఎస్ అధికారిగా ఇటీవల నియమించబడిన వి. ఎలిషారావును సచివాలయ ఉద్యోగులకు పరిచయం చేసి, సచివాలయ పనితీరు, విధి విధానాలు మరోసారి గుర్తు చేస్తూ, మండల జిఎస్ డబ్ల్యు ఎస్ అధికారికి ప్రతి ఉద్యోగి పూర్తి సహకారం అందించాలని ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ సూచించారు. మండల జిఎస్ డబ్ల్యు ఎస్ కార్యాలయములో పని చేయుటకు గాను వేమవరం గ్రామ సచివాలయ మహిళా పోలీసు అయిన భువనేశ్వరి కౌతవరం 2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ రేణుకా డిప్యుటేషన్ పద్ధతిలో నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండి. ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ పంచాయతీ రాజ్ జిఎస్ఎస్ అంజనా దేవి, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వో లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాక, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి వి. ఎలిషా రావుకు జ్ఞాపిక అందజేస్తూ చిరు సత్కారం నిర్వహించి, ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## త్వరలో అందుబాటులోకి మరో ఏడు కొత్త ఇసుక రీచ్‌లు!



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఇసుక విధానాన్ని అమలు చేయడం జరుగుతోందని.. ఇకపైనా ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక సరఫరా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, త్వరలో ఏడు కొత్త రీచ్‌లను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం నుంచి 6వ జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక, పట్టా భూముల్లో ఇసుక తొలగింపు, కొత్త రీచ్‌లకు సంబంధించి అనుమతుల ప్రక్రియ, తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా కాకుండా తీసుకుంటున్న చర్యలు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం తొమ్మిది రీచ్‌ల పరిధిలో 7.27 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. కృష్ణా, మున్నేరు పరిధిలో జగ్గయ్యపేట మండలంలో రెండు, చందర్లపాడు మండలంలో రెండు, కంచికచెర్ల మండలంలో 3 కొత్త రీచ్‌లకు సంబంధించిన ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుక తొలగింపునకు 34 దరఖాస్తులు వచ్చాయని.. వీటిలో 26 దరఖాస్తులను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. రెండు దరఖాస్తులకు ఇప్పటికే పర్యావరణ అనుమతులు వచ్చాయని.. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నామన్నారు. తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీసు శాఖ సహకారంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని.. అక్రమ రవాణాకు సంబంధించి 248 కేసులు నమోదుతో పాటు 440 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు కమిటీకి వివరించారు. జిల్లాలో ఇసుక విధానం అమలుకు సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి బాగుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మైన్స్ డీడీ శ్రీనివాసరావు, సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మగవారి సంతానసాఫల్యత పై ఎందుకు సమాన దృష్టిపెట్టాలి

డా. సుమ వర్ష, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, పెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్, విజయవాడ



**విజయవాడ మేజర్ న్యూస్ :** తరరాల తరబడి, సంతాన సాఫల్యతనికేవలం మహిళ బాధ్యతగా చూస్తూ వచ్చేరు. గర్భధారణ జరగకపోతే, సాధారణంగా ఆ దంపతుల్లో మొదట విడత పరీక్షలు, చికిత్సలు, భావావేశపరమైన శ్రమ వంటివి మొదట మహిళే ఎదుర్కొంటూ వుంటంది. అయితే, ప్రపంచవ్యాప్తంగా, మొత్తం వంధ్యత్వ కేసుల్లో దాదాపు సగం వరకూ మగ అంశాల ప్రమేయం వున్నవే. ఈ వాస్తవం తరుచూ మౌనం మాటున మరుగుపడిపోతూ వుంటుంది, చాలా మంది పురుషులు అసలు పరీక్ష చేయించుకోరు, మద్దతు నివ్వరు, వారి పునరుత్పత్తి ఆరోగ్యం ఎంత ముఖ్యమైనదో వారికి తెలీనే తెలీదు. మగవారినికూడా ఈ సంభాషణలోకి తీసుకురావడం ఎంత ముఖ్యమో, ఒక సంతాన సాఫల్యతా నిపుణురాలిగా నేను చూస్తునే వున్నారు. చాలా మంది అనుకునేదానికన్నా పురుష వంధ్యత్వం ఎంతోసర్వ సాధారణమైనదే. ప్రత్యేకంగా భారతదేశంలో ఇది, మరీ ముఖ్యమైనదే. ఒక అంచనా ప్రకారం, 2 కోట్ల 75 లక్షల మంది భారతీయులు వంధ్యత్వంతో పోరాడుతున్నారు, వీరిలో 40 - 50 శాతం వరకూ మగవారికి సంబంధించిన అంశాలే వంధ్యత్వానికి దారితీస్తున్నాయి. ఇటీవలి విశ్లేషణలు కూడా, భారతీయ పురుషుల్లో కేవలం 25 శాతం మంది మాత్రమే సాధారణ వీర్య ప్రమాణాలకు తగినట్టుగా వున్నారని సూచించింది, వీర్య సంబంధమైన సమస్యలు ఎంత విస్తృతంగా వున్నాయో ఇది చెబుతోంది. వీర్య కణాల సంఖ్య తక్కువగా వుండడం, చలనశీలత తగ్గిపోవడం, హార్మోన్ అసమతుల్యత, జన్యు పరిస్థితులు, ఇన్ఫెక్షన్లతోసహా, ధూమపానం, మద్యపానం, ఊబకాయం లేదా దీర్ఘకాల వత్తిడి వంటి ఎన్నో అంశాలు ఇందుకు దారితీస్తుండొచ్చు. కాలుష్యం, జీవవిషాలు ఎదురుకావడం, సరైన వేడి, చివరకి బిగుతుగా బట్టలు వేసుకోవడం కూడా వీర్య నాణ్యతని ప్రభావితం చేస్తూ వుండొచ్చు. ఈ ముప్పులన్నింటి గురించి ఇంత స్పష్టంగా తెలిసినప్పటికీ, చైతన్యం లేకపోవడం, కళంక భావనల వల్ల పురుషులు ప్రాథమిక సంతాన సాఫల్యతా పరీక్షలు కూడా చేయించుకోవడం లేదు. త్వరగా పరిస్థితిని అంచనా వేసినట్టయితే అది మొత్తం వ్యవహారాన్ని మార్చొచ్చు. ఒకవేళ, ఒక దంపతులు ఏడాదిపాటు ప్రయత్నించినా గర్భధారణ విషయంలో విఫలమవుతున్నప్పుడు, చేపట్టాల్సిన చర్యల్లో వీర్య విశ్లేషణ అనేది అత్యంత సులభమైన, వివరణాత్మకమైన విషయం. దీనివల్ల మనకి వీర్యకణాల సంఖ్య, ఆకారం, కదలిక గురించి స్పష్టమైన వివరాలు తెలియడమేకాక, తరవాత తీసుకోవాల్సిన చర్యల గురించి ఒక స్పష్టమైన అవగాహనకు ఇది దారితీస్తుంది.

ఇలాటి సమస్యలని త్వరగా గుర్తించినట్టయితే, జీవనశైలి సర్దుబాట్లు, ధాన్యం, హార్మోన్ చికిత్స లేదా వారి ప్రత్యేక అవసరాలకి తగినట్టుగా సహాయక పునరుత్పత్తి చికిత్సలు వంటివాటివి మగవారికి అందుబాటులో వుంటాయి. సమస్యని ఎంత త్వరగా అర్థం చేసుకోగలితే, విజయం సాధించడానికి అన్ని అవకాశాలు వుంటాయి. మగవారి వంధ్యత్వం తాలూకు భావావేశపరమైన ప్రభావం గురించి మాత్రం మనం ఏమాత్రం మాట్లాడుకోం. చాలా మంది మగవారు అపరాధ భావం, ఆశాభంగం లేదా అసమగ్రత భావాలని వాళ్ళలోపలే దాచుకుంటూ వుంటాయి. పురుషత్వాన్నిశారీరకశక్తితో, లైంగిక సామర్థ్యంతో ముడిపెట్టే సంస్కృతుల్లో వంధ్యత్వ సవాళ్ళని గుర్తించడం అన్నదిచాలా అనివార్యం అనిపించొచ్చు. బయటకి మాట్లాడుకోకుండా వున్నందువల్ల అది మానసిక ఆరోగ్యాన్ని, ధైర్యాన్ని, సంబంధాలని దెబ్బతీయొచ్చు. భాగస్వామితో మనసు విప్పిమాట్లాడ్డం, కౌన్సిలింగ్ సుకోవడం లేదా ఒకప్రత్యేక నిపుణులతో మాట్లాడ్డం ఎంతో ఉపశమనాన్ని ఇవ్వొచ్చు. ఈ ప్రయాణాన్ని ఎవరూ ఒంటరిగా సాగించాల్సిన అవసరంలేదు. స్థిరమైన జీవన శైలి మార్పులతో మగవారి వంధ్యత్వ పరిస్థితిని గణనీయంగా మెరుగుపరచవచ్చు అనేది ఒక ప్రోత్సాహకరమైన వాస్తవం. పోషకాలు మెండుగావుండేఆహారం, క్రమంతప్పనివ్యాయామం, మెరుగైననిద్ర, వత్తిడినిసరిగా నిర్వహించుకోవడం, ధూమపానం, అతిగా మద్యం సేవనం వంటి విమానుకుంటే, గణనీయంగా పరిస్థితిమెరుగవుతుంది. ఇలాంటి చిన్నచిన్న చర్యలు తీసుకోవడం ద్వారా పురుషులు వారి ఆరోగ్యంపైపట్టుసాధించి, వంధ్యత్వపరంగానూ, మొత్తంగా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయోజనాలని పొందొచ్చు. ఇందుకు మనకి ముఖ్యంగా కావాల్సింది సాంస్కృతికపరమైన మార్పు. వంధ్యత్వం అనేది కేవలం మహిళ సమస్య మాత్రమే కాదు. ఇదొక పరస్పర అనుభవం, దీన్ని ఎదుర్కోడానికి పరితాపం, చైతన్యం, భాగస్వాములిద్దరూ సమాన బాధ్యత వహించడం చాలా అవసరం. వంధ్యత్వ మదింపుకోసం పురుషులు, మహిళలూ ఇద్దరూ కలిసి వచ్చినప్పుడు, నిజాయితీగా, గౌరవంగా ఒకరికొకరు దన్నుగా నిలిచినప్పుడు విజయం సాధించిన ఎన్నో కథలకు ఫెర్టీ9 వంటి క్లినిక్ లు ప్రత్యక్ష సాక్షి. భాగస్వాములు ఇద్దరినీ త్వరగా అంచనావేసినట్టయితే, తల్లితండ్రులుగా మారే మార్గం మరింత ప్రభావవంతంగా, భావావేశపరంగా ఆరోగ్యమైన పద్ధతిలోసుగమం అవుతుంది. పురుషులు మర్మంలేకుండా మరింత బాహాటంగా మాట్లాడి, సరైన సమయంలో సహాయం కోరగలిగినప్పుడు, వంధ్యత్యం గురించి భయపడాల్సిన అవసరం లేని, దాన్ని అర్థంచేసుకోగలిగే భవిష్యత్తుని చేరుకోగలుగుతాం. మౌనాన్ని వీడితేనే దంపతులు సమాధానాలకి, మద్దతుకి దగ్గరవుతారు, చివరగా వాళ్ళు కలలుగంటున్న కుటుంబాన్ని సాధించుకోగలుగుతారు.

## భారత్ కోసం ఏఐని మరింత చేరువ చేస్తోన్న అమెజాన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** లభ్యత, ఉత్పాదకత, డిజిటల్ సమ్మిళితను పెంచడానికి భారత ప్రభుత్వ ఏఐ మిషన్‌కు మద్దతు ఇస్తూ, 2030 నాటికి లక్ష లాది మంది భారతీయులకు కృత్రిమ మేధస్సు (ఏఐ)ని అందించే ప్రణాళికలను అమెజాన్ వెల్లడించింది. స్థానిక క్లౌడ్, ఏఐ మౌలిక సదుపాయాలలో 12.7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి కంపెనీ ప్రణాళిక చేసింది. అంతేకాకుండా దాని విభిన్న వ్యాపారాల ద్వారా 15 మిలియన్లకు పైగా చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలను తీసుకువస్తుంది. 2030 నాటికి నాలుగు మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ అక్షరాస్యత, కెరీర్ అవగాహనను తీసుకురావడానికి అమెజాన్ కట్టుబడి ఉంది. అమెజాన్ డాట్ ఇన్ లో షాపింగ్‌ను సులభతరం చేయడానికి, వందల మిలియన్ల మంది కస్టమర్‌లను మరింత లీనమయ్యేలా చేయడానికి కంపెనీ ఏఐని ఉపయోగించడాన్ని కొనసాగిస్తుంది. “భారతదేశంలో ఏఐకు గొప్పగా సమం చేసే సామర్థ్యం ఉంది. మరీ ముఖ్యంగా చారిత్రాత్మకంగా ప్రజలను వెనక్కి నెట్టివేసిన భాష, అక్షరాస్యత, యాక్సెస్ అడ్డంకులను ఛేదించగలదు” అని అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మాజీ గవర్నర్ రోశయ్యకు ఘన నివాళి



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ సెంటర్లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పువ్వాడ సురేష్,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నంబూరు జగదీష్ కృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు నందిపాటిఆంజనేయులు గార్లపాటి పవన్ కుమార్, మండవ గోపి, నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మండవ రామ్మోహనరావు ఆటో కార్మికులు పాల్గొన్నారు. అనంతరంస్వీట్స్ పంపిణీ చేశారు.





## సుబ్రహ్మణ్యేశ్వరునికి రూ.కోటి విలువచేసే వెండి మండపం

**మోపిదేవి మేజర్ న్యూస్:** మోపిదేవి గ్రామంలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆర్ వి ఆర్ గ్రూప్ అధినేత, ఆర్ వి ఆర్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చైర్మన్ రావి వీర రాఘవ చౌదరి, సౌభాగ్య లక్ష్మి దంపతులు గర్భాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఒక కోటి ఒక లక్ష యాభై మూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయల విలువ చేసే 48 కేజీల 895 గ్రాములు బరువుగల వెండి మండపాన్ని గురువారం ఉదయం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి చేతుల మీదుగా ఆలయ ఆవరణలో మండపాన్ని లాంఛనంగా ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావుకి అందజేశారు. అర్చకులు వెండి మండపాన్ని శ్రీ స్వామివారికి అలంకరించి, దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోడూరులో దత్తాత్రేయునికి పంచామృతా అభిషేకం



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరులోని శ్రీ షిరిడి సాయి దివ్య. ధ్యాన. జ్ఞాన మందిరంలో దత్తాత్రేయ స్వామి దత్త జయంతి సందర్భంగా గురువారం పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు భక్తులచే క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు జరిగాయి ఆలయ చైర్మన్ వెంకట్ నారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.




## మారుతి సుజుకీతో భారతదేశ ఎలక్ట్రిక్ విధానం అనుసరణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలోని 13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్స్, అగ్రిగేటర్స్ తో సహకార ఒప్పందాలపై సంతకాలు చేయడం గురించి మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. ఈ ఒప్పందాలు మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ సీఈవో అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హిసాషి టకేఉచి, మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ, సీపీవోల నుండి ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో సంతకాలు చేయబడ్డాయి. ఈ సందర్భంగా హిసాషి టకెఉచి మాట్లాడుతూ.. “ఈవీ ఛార్జింగ్ విచారాలు పరిష్కరించడానికి, కస్టమర్ కు ఆత్మవిశ్వాసం పెంచడానికి పూర్తి సంసిద్ధతతో మేము ఎలక్ట్రిక్ ప్రయాణం విభాగంలోకి ప్రవేశించిన కారణంగా మేం ఒక చారిత్రకమైన చర్య తీసుకుంటున్నాము. మా సేల్స్, సర్వీస్ నెట్ వర్క్ లో 2,000 మారుతి సుజుకీ ప్రత్యేకమైన ఛార్జింగ్ పాయింట్ల దృఢమైన నెట్వర్క్ ను స్థాపించాము. ఇవి 1,100 పట్టణాలు కంటే ఎక్కువగా విస్తరించాయి. దేశంలో విస్తృతమైన ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అందచేయడానికి 13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లతో కూడా అనుసంధానం చెందాము. 2030 నాటికి భారతదేశంవ్యాప్తంగా ఒక లక్షకు పైగా ఛార్జింగ్ పాయింట్ల నెట్‌వర్క్‌ను ప్రారంభించడమే మా లక్ష్యంగా పెట్టుకున్నాము” అని వెల్లడించారు.

## గెలాక్సీ ట్యాబ్ ఏ11ను విడుదల చేసిన సామ్‌సంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ ట్యాబ్ ఏ11ను విడుదల చేసింది. అన్ని వయసుల వినియోగదారులకు అవసరమైన రీతిలో లీనమయ్యే వినోదం, సున్నితమైన పనితీరు, వైవిధ్యతను మిళితం చేసుకున్న గెలాక్సీ ట్యాబ్ ఏ 11.. 8.7” డిస్‌ప్లేతో 90 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంటుంది. మీరు వెబ్ బ్రౌజ్ చేస్తున్నా, సోషల్ మీడియాలో చూస్తున్నా లేదా మీకు ఇష్టమైన షోలను స్ట్రీమింగ్ చేస్తున్నా, ఇది ఎలాంటి కాంతి పరిస్థితిలోనైనా అసమానమైన వీక్షణ, సున్నితమైన స్క్రోలింగ్ అనుభవాన్ని అందిస్తుంది. గెలాక్సీ ట్యాబ్ ఏ11 డాల్బీ-ఇంజనీర్డ్ డ్యూయల్ స్పీకర్‌లను కూడా కలిగి ఉంది. ఇవి సినిమాలు, సంగీతం లేదా వీడియో కాల్‌లకు అనువైన, మహోన్నత, మల్టీ డైమెన్షనల్ ఆడియోను అందిస్తాయి. గెలాక్సీ ట్యాబ్ ఏ 11 సామ్‌సంగ్ డాట్ కాం, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది.

## పర్యాటక మంత్రిత్వ శాఖతో మాస్టర్ కార్డ్ అవగాహన ఒప్పందం



**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ప్రీమియం గమ్యస్థానంగా భారతదేశం పట్ల ఆకర్షణను వృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ, మాస్టర్ కార్డ్ రెండేళ్ల అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలోని గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ, పాక సంపదలను హైలైట్ చేసేందుకు మాస్టర్ కార్డ్ ప్రఖ్యాత ప్రైస్‌లెస్ ప్రోగ్రామ్‌తో సహా గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రభావితం చేస్తుంది. విభిన్న అవసరాలున్న ప్రయాణికుల కోసం సంయుక్తంగా మార్కెటింగ్ క్యాంపెయిన్‌ను అమలు చేస్తూ, సురక్షితమైన, బాధ్యతాయుతమైన డిజిటల్ చెల్లింపు పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ వాటాదారులను కలుపుకుని వెళ్లడం ద్వారా ఇది పర్యాటక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. గోవాతో ప్రారంభించి, ప్రైసెల్స్ డాట్ కాం వారణాసిలో అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్భాగాలలో అరుదైన అనుభవాలను అందుబాటులోకి తీసుకువస్తుండగా, భవిష్యత్తులో ఈ జాబితాలో మరిన్ని ప్రాంతాలు చేరనున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, మాస్టర్ కార్డ్ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ అధికారి రాజా రాజమన్నార్, భారతదేశం, దక్షిణాసియా అధ్యక్షుడు గౌతమ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## 2026లో విజయవాడకు నూతన మాస్టర్ ప్లాన్



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : 2026లో విజయవాడకు నూతన మాస్టర్ ప్లాన్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ సూచనల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ కి పట్టణ ప్రణాళిక శాఖ కార్యకలాపాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ తయారీ, జోనింగ్ నియమాలు, డిపిఎంఎస్ ద్వారా భవన అనుమతుల ఆన్‌లైన్ ప్రక్రియ, ఎల్ ఆర్ఎస్, బిపిఎస్ పథకాల అమలు విధానాలు,అధికారులు డిస్‌ప్లే డివైసెస్ పాలసీ అమలు, ఆక్రమణల తొలగింపు, మాస్టర్ ప్లాన్ రోడ్ల హక్కు-మార్గం పరిరక్షణ, అనధికార నిర్మాణాలపై తీసుకుంటున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను వివరించారు. ప్రస్తుతం విజయవాడకు 2006లో సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ ఉందని, ప్రతి 20 సంవత్సరాలకు మాస్టర్ ప్లాన్ మారుతుందని, అందులో భాగంగా 2026 లో విజయవాడ నగరపాలక సంస్థ కు నూతనంగా మాస్టర్ ప్లాన్ ప్రణాళికను సిద్ధం చేయబోతున్నారని తెలిపారు. అదనంగా, జంక్షన్ డెవలప్‌మెంట్లు, మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ ఇంటిగ్రేషన్, కాంటోన్మెంట్ ప్రాంతాల ప్రత్యేక పట్టణ ప్రణాళిక అంశాలపై కూడా వివరణ ఇచ్చి, అమరావతి జోనింగ్ రెగ్యులేషన్ బుక్కును బహుకరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఒ డాక్టర్ రజియా షబీనా, టీ.పి. ఒ మతీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పులిగడ్డలో వాటర్ ట్యాంక్ సమస్యను పరిష్కరించండి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు ప్రమాదకరంగా మారిందని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అధికారులకు తెలియజేసారు. గురువారం ఆర్డబ్ల్యూఎస్ ఏఇ భోగాది జగత్ ను కలిసి సమస్యను వివరించారు. శిధిల వాటర్ ట్యాంక్ ప్రక్కనే అంగనవాడి స్కూలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియటం లేదన్నారు. గ్రామస్థులకు తాగునీటి సమస్య కూడా ఏర్పడే అవకాశం ఉందని వివరించడంతో ఆర్డబ్ల్యూఎస్ డీఈ బీహెచ్. ప్రసన్న, ఏఈ జగత్ లు హుటాహుటిన పులిగడ్డ వచ్చి వాటర్ ట్యాంక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి. అనిత,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పునః నిర్మాణ దాతలకు సన్మానం



ఘంటసాల, మేజర్ న్యూస్ : ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునస్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం రూ.3.70 కోట్లు అంచనా వ్యయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ఈ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 కోట్లు మంజూరు చేయగా, మిగతా నిధులు దాతల సహకారంతో సమీకరించనున్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందించిన దాతలను గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు గురువారం ప్రత్యేకంగా సన్మానించారు. దాతలలో తమ్మన సోమేశ్వరరావు రూ.8,10,116/-, దాసం రామకృష్ణ రూ.50,116/-, కొండవీటి కోటేశ్వరరావు (కోటి) రూ.50,116/-, కొంగితల అర్వేశ్వరరావు (బుల్లబ్బ) రూ.50,116/-, సూరపనేని కిషోర్ రూ.50,000/- విరాళాలు అందించారు. వీరిని టీడీపీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), కూటమి నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన నాయకులు కొండవీటి నాని, మాదాసు వినయ్, తమ్మన దినేష్, తమ్మన పవన్ కుమార్, పువ్వాడ రవి, గాదె వెంకటేశ్వరరావు, మేక పుల్లయ్య, కటారి తాతయ్య, తమ్మన నారాయణ, మేక పాములు, పుల్లారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం మాదిగ జాతికి ఉంది

### ఏపీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ





విజయవాడ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేసి 59 కులాలకు సామాజిక న్యాయం చేసిన చంద్రబాబుకి యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం విజయవాడ జింఖానా గ్రౌండ్ లో 3 దశాబ్దాల మాదిగల విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్లరామ ఆంజనేయులు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు చేయడం వల్లే మాదిగల 24500 ఉద్యోగాలు వచ్చాయని, ఇప్పటి ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణకు చట్టం చేయుటం వల్ల ఎస్సీ ఉద్యోగ నియమాకాల్లో 650 ఉద్యోగాలు మాదిగల వచ్చాయని, సామాజిక న్యాయం పక్షాన నిలబడ్డ చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం మాదిగ జాతికి ఉందని పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. రాజకీయంగా మాదిగలకు 14 సీట్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని, నామినేటెడ్ పదవులలో కూడా ప్రాతినిధ్యం కల్పించిన చంద్రబాబుకు మాదిగలు అండగా నిలవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యం కోసం సమిష్టిగా పోరాడబట్టి వచ్చిందని మందకృష్ణ ఒక్కడే పోరాడానని తను గొప్పలు చెప్పుకోవటం హాస్యాస్పదమన్నారు. ఈ సభలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోనుగోటి కృపాకర్, దండువీరయ్య, దాసరి సువర్ణ రాజు, రాయకంటి రాందాసు, గర్నన తదితరులు పాల్గొనగా పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి, మాదిగల కోసం చంద్రబాబు చేసిన కృషిని కొనియాడారు.

## నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి





అవనిగడ్డ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అవనిగడ్డలో నూతన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం ప్రారంభించారు. స్థానిక రెవెన్యూ హాల్ ఎదురుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.4లక్షలు కలిపి ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం పరీక్షను, వ్యవసాయ విజ్ఞాన పుస్తక ప్రదర్శనను, రైతుల కోసం సిద్ధం చేసిన గోనె సంచులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బ్రహ్మానందబాబు, ఏడీఏ జయప్రద, ఏఓ శుభ హారిక, మురళీకృష్ణ, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానం గానగంధర్వుడు ఘంటసాల



ఘంటసాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఘంటసాల కళాతోరణంలో గాన గంధర్వుని 103వ జయంతి సందర్భంగా జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఘన ఘన నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహోన్నత గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వర దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే దర్శకుడు, నేపథ్య గాయకుడు. ఘంటసాల జన్మతః వచ్చిన గంభీరమైన స్వరంతో, పట్రాయని సీతారామశాస్త్రి (సాలూరు చిన్న గురువు) వద్ద క్షుణ్ణమైన శాస్త్రీయ సంగీత శిక్షణతో, తెలుగు సినీ సంగీతము ఒక విభిన్నమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకోవడానికి దోహదపడ్డాడు. ఘంటసాల తెలుగు సినిమా తొలితరం నేపథ్యగాయకులలో ఒకరు. వ్యాఖ్యానంతో సహ ఆయన ఆలపించిన భగవద్గీత తెలుగు నాట అత్యంత ప్రజాదరణ పొందినది. రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి పోతన వెంకటేశ్వరరావు, రేడియో ఆర్టిస్ట్ భలే వెంకటేశ్వరావు, కళాకారులు కొల్లూరి సుబ్బారావు, గంజి చక్రవర్తి, గంజి రాముడు, పి హెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారులు ఘంటసాల మధుర గీతాలు ఆలపించారు.

# సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్



కృష్ణలంక, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నదని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 20వ డివిజన్ నెహ్రూ నగర్ లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ప్రజల సమస్యలను ఆలకించి వారినుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే శక్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించనలు మేరకు తూర్పు నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు ఎక్కడా ఆటంకం లేకుండా ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు భరోసా ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి పథకం పారదర్శకంగా అమలు అవుతుందన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే కీలక వేదికగా ప్రజా దర్బార్ నిలుస్తుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మాణం, విద్య, వైద్య సేవలు వంటి ప్రతి రంగంలో కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి జీవన ప్రమాణాలు మెరుగుపడే వరకు సంక్షేమం ఆగదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సేవలు సమయానికి అందించడానికి పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరి సమస్యను వ్యక్తిగత సమస్యగా తీసుకుని పరిష్కరించడమే తమ ధ్యేయమని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ వందలాదిగా పాల్గొని తమకున్న ఇంటి, పెన్షన్, డ్రైనేజ్, వాటర్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీను, గుద్దటి జయ కుమార్, వాసా పల్లపురాజు, కొడాలి సాయిబాబు, రాజమహంతి రమాదేవి, బందారు కుమారి, గల్లా సుబ్బారావు, లక్ష్మి, సాతకాలి, వన్నెరెడ్డి రాధా, గజ్జె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు నిర్మించండి

**జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో చర్యలు తీసుకోవాలి : మాజీ గొల్లపూడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండు సుబ్రమణ్య రాజు**





**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని నున్న గ్రామంలో గత ప్రభుత్వం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేటాయించడం జరిగింది. అప్పటి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు నున్న గ్రామంలోని టీచర్స్ కాలనీలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో అరెకరం భూమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి ఇవ్వటం జరిగింది. కానీ నిర్మాణం జరిగినప్పటికీ ప్రజలు బయటనుండి రావటానికి సరైన రహదారి లేనందున వచ్చేవారు ఇబ్బంది పడకుండా చూడాలని, ఎంతోమంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తారని గుర్తించి అధికారులు సరైన రహదారిని నిర్మించాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని కోరుతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇక్కడ నిరుపేద ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందుతాయి.ముఖ్యంగా పాముకాటులకు, కుక్కకాటులకు, ఇంజక్షన్ అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఅందరూ సద్వినియోగం చేసుకుంటారు కనుక ప్రజలు బయట నుండి రావటానికి సరైన రహదారిని నిర్మించి, జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో అధికారులు జోక్యం చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ గొల్లపూడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండుసుబ్రమణ్య రాజు కోరుతున్నారు.



## రామాలయ నిర్మాణంలో దాతల భాగస్వామ్యం

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రామాలయ నిర్మాణంలో దాతలు భాగస్వాములు కావాలని యుఎఫ్ ఆర్టిఐ రాష్ట్ర కోకన్వీనర్, గురజాడ మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ కోరారు. మండలంలోని తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ నిర్మాణ పనులకు గురువారం దాతలు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదగా విరాళాలను అందజేశారు. గ్రామానికి చెందిన చలపాటి రెడ్డయ్య 1,02,000 రూపాయలు, పరిశే శ్రీనివాసరావు 1,01,116 రూపాయల వంతున విరాళాలను అందించారు. పురిటిగడ్డ గ్రామానికి చెందిన తాతా నరేంద్ర ఆలయ శిఖర నిర్మాణానికి 20 వేల రూపాయలు పులి గంగాధరరావు ద్వారా అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను శ్రీనివాస గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ గ్రామస్తులు కార్యక్రమంలో మరీదు సాంబశివరావు, మారగాని సుబ్బారావు, జంపాన రఘుబాబు, గంగాధరరావు, సువర్ణగంటి నాగేశ్వరరావు, కాగిత శ్రీనివాసరావు, మారగాని ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్.టి.యు నూతన కార్యవర్గం ఎన్నిక



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల ఎస్.టి.యు అధ్యక్ష కార్యదర్శులుగా ముసిబోయిన శ్రీనివాసరావు(భట్లపెనుమర్రు), జన్ను జగన్ శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కూచిపూడి- పెదపూడి సెంటర్లో గల కాంచనరావు సిపిఐ కార్యాలయంలో గురువారం ఎస్ టి యు 79 వ వార్షిక సమావేశం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్థికకార్యదర్శిగా తుంగల. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎం. నరేంద్ర, జిల్లా కౌన్సిలర్లుగా ఏ. శ్రీనివాసరావు, పి. వీరబాబు, ఎం. విజయలక్ష్మి, కే. స్వరూపారాణి, ఆర్థిక సహాయ కార్యదర్శులుగా కే. క్రాంతి కుమార్, జె. ఏసు, సిహెచ్. యస్. వి. ప్రసాదరావు లను ఎన్నుకొన్నారు.ఈఎన్నికలకు పరిశీలకునిగా పి. గోపాలకృష్ణ ఎన్నికల అధికారిగా మోహన్ వంశీ, కృష్ణాజిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం.మాధవరావు హాజరైనారు.

# స్క్రబ్ టైఫస్‌కి చోటి ఇవ్వకండి

**డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి**



**నాగాయలంక డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం తలగడదివి, ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సోర్లగొంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి మాట్లాడుతూ ప్రస్తుతం భయపెడుతున్న వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో వ్యాధి రావడానికి గల కారణాలను సంక్రమించే విధానాన్ని వ్యాధి లక్షణాలను వ్యాధి నిర్ధారణ పరీక్షలను చికిత్సను, నివారణ చర్యలను తీసుకొనవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. పేట చిన్న చిన్న పురుగులు మెయిడ్స్ కొట్టడం వల్ల సంక్రమిస్తుంది అని తెలియజేశారు. ఈ పురుగులు కుట్టడం వల్ల మనుషులు ఓరియం షియా సుసియా గా ముసి ముశి అనే బ్యాక్టీరియా శరీరంలోనికి ప్రవేశించి వ్యాధిని కలుగజేస్తుందని తెలియజేశారు. యొక్క లక్షణాలు జ్వరం చలి తలనొప్పి శరీర నొప్పులు మైట్స్ కాట్ ప్రదేశంలో స్క్రాప్ లాంటి ప్రాంతం ఎస్ బార్ మా దద్దుర్లు ఉంటాయని తెలియజేశారు. అశ్రద్ధ చేస్తే మెదడు వాపుకు దారితీస్తుందని తద్వారా మరణం కూడా సంభవించవచ్చునని తెలియజేశారు. కావున ప్రజలు పరిశుభ్రతను వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మైండ్స్ ఉన్నటువంటి ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను చేపట్టవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు పొలంలో గడ్డి అధికముగా ఉన్నటువంటి ప్రదేశాలలో ఈ మైండ్స్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలియదు చెప్పారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ స్వీయ రక్షణ పొందవలసినదిగా పేర్కొన్నారు. శరీరంపై ఎస్కార్ అనగా పురుగు కుట్టిన ప్రదేశంలో నల్లటి మచ్చలు శరీరంపై దద్దుర్లు ఏర్పడితే అశ్రద్ధ చేయవద్దని వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించవలసినదిగా పిలుపునిచ్చారు. స్క్రూప్ టైపాస్ వ్యాధిని అశ్రద్ధ చేస్తే శరీరంలోని అవయవాలు లివర్స్ మెదడు వంటి అవయవాలు పాడయ్యి మల్టీ ఆర్గాన్ పేయిల్యూర్ లోకి వెళ్లే అవకాశం ఉందని మెదడువాపు వచ్చి మరణం వరకు దారి తీసే అవకాశం ఉందని తెలియజేశారు. కావున ప్రజలందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రతతో స్వీయ రక్షణ బాధ్యతలతో స్క్రూ బ్ టైపస్ వ్యాధిని తరిమి కొట్టవోచ్చని పిలుపునిచ్చారు. తరిమి కొట్టడానికి డాక్సీ సైక్లిన్ ఏజిత్రో మైసిన్ వంటి యాంటీబయోటిక్ వంటి మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలగడదీవి ఏఎన్ఎం మద్దాల కృష్ణకుమారి తలగడదీవి ఆశా కార్యకర్త చిరువోలు లావణ్య ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ్రెడ్డి శివరాం ప్రసాద్ పి ఈ టి ఉపాధ్యాయులు బిపిఎల్ ప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని డాక్టర్ ఇచ్చిన సలహాలు విద్యార్థులతో కలిసి కార్యక్రమంలో ముందు జాగ్రత్త చర్యలు వివరించినారు.



## సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే సి పి ఆర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వంగర శేషగిరిరావు అన్నారు. గురువారం ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎ.వి.ఆర్ కాలేజీ ఇంటర్ బాలికలకు ఆరోగ్య జీవనశైలి గూర్చి, పర్యావరణ పరిరక్షణ గురించి, ప్లాస్టిక్ నివారణ , గుండె ఊపిరితిత్తులు పునర్జీవన చర్య ( సి పి ఆర్ ) లపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ గుడి సేవ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధరరావు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు అమర్చిన పద్మావతికి పరామర్శ

**ఎంపీటీసీ తాడికొండ చిన్నా, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీకాకుళం గ్రామానికి చెందిన మోసంగి పద్మావతి డయాబెటిస్‌తో తీవ్రత కారణంగా ఒక కాలు తొలగించాల్సి వచ్చింది. జనసేన పార్టీ నాయకుడు కొండవీటి పవన్ కుమార్ (నాని) ఆమెకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో పద్మావతిని విజయవాడకు తీసుకెళ్లి సుద్ధిక్షన్ ఫౌండేషన్ ప్రతినిధులతో సంప్రదించి కృత్రిమ కాలు అమర్చేలా ఏర్పాట్లు చేశారు. ఇంటికి తిరిగి వచ్చిన పద్మావతిని, నానితో కలిసి రాష్ట్ర తెలుగు యువత నాయకులు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు మాదాసు వినయ్ ఆమెను స్వగృహంలో పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ధాన్యం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న కైలే



**పామర్రు మేజర్ న్యూస్ :** విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై పామర్రు వద్ద రహదారి పక్కన ఆరబోసిన ధాన్యంను పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం విక్రయంలో రైతులు పడుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాము ధాన్యం విక్రయించేందుకు పడుతున్న ఇబ్బందులను రైతులు ఆయనకు వివరించారు. కోతలు కోసి ధాన్యం ఆరపెడుతున్నా తేమ శాతం పేరుతో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గోనెసంచులు ఇవ్వడం లేదని, సంచులు ఇచ్చినా తాము తూకం వేసి నిల్వ చేయాల్సిన పరిస్థితి ఉందని, లారీలు రావడంలేదని ఆయనకు వివరించారు. దీనిపై అనిల్ కుమార్ రైతులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని రైతులకు ఏ కష్టం వచ్చినా వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని తెలిపారు. రైతులకి ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నర పాలలోనే సుపరిపాలన దిశగా అడుగులు

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల కాలంలో సుపరిపాలన దిశగా అడుగులు వేస్తూ, అనునిత్యం ప్రజాహితం కోరుకుంటూ, నియోజకవర్గ ప్రగతి కోరుకుంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం పామర్రులోని సచివాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి పథంలో పామర్రు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే బాధ్యతగా ప్రజలు ఇచ్చిన మెజారిటీని దృష్టిలో పెట్టుకొని బాధ్యతతో ప్రజల ఆకాంక్ష మేరకు చేస్తున్న కార్యక్రమమే ఈ ప్రజా వేదిక కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా ఆ రోజు టీచర్స్-పేరెంట్స్ మీట్ ఉండటంతో ఒకరోజు ముందుగా గురువారమే నిర్వహించడం జరిగిందన్నారు. చాలామంది ప్రజలు ఎన్నో సమస్యలు, వారి గోడు వెళ్లబోసుకోవడానికి, అర్జీల రూపంలో తీసుకురావడానికి చాలా సమస్యలను కూడా తమ ముందుకు తెచ్చారని, అవన్నీ పరిష్కరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొన్ని సమస్యలు ఇక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇకనుండి ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సచివాలయం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, కావున ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. నేను మీ శాసనసభ్యుడిని, మీ సేవకుడిని, మీ కుమార్ రాజా కోరేది ఒక్కటే... మీ ఇంటి పెద్ద కొడుకుగా, మీ పెద్ద బిడ్డగా ఈరోజు ఈ నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించడానికి బాధ్యతగా వ్యవహరిస్తా, సమస్య పరిష్కరించేదాకా నిద్రపోను, మీకు అండగా ఉంటానని మరొకసారి తెలియజేస్తున్నా అంటూ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు విచ్చేసి తమ సమస్యలను మధ్యలో రూపంలో అర్జీల రూపంలో ఎమ్మెల్యే కుమార్ రాజాకు అందజేశారు. అర్జీలు అందించిన వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్న కుమార్ రాజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు అధికంగా ఇళ్ల స్థలాలు వ్యక్తిగత పింఛన్లు కు సంబంధించి నా అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పి - 4 కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకే సీఎం సహాయనిధి



**పెడన, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుంది అని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో రు. 14.88 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత నిస్తూ... పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన తమ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 21 మందికి మంజూరు అయిన రు. 14లక్షల 88వేల 816 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంపిణి చేశారు. అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి పార్టీ నేతలు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కోట విపత్తుల నాయకులు తదితరులు ఉన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కొడమంచిలి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పమిడిముక్కల మండల వైస్ ఎంపీపీ, కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ తాడేపల్లి లోని కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. వారితో పాటు కృష్ణాజిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ తదితరులు కూడా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కొద్దిసేపు జగన్మోహన్ రెడ్డి వీరితో ముచ్చటించారు.

## సురేంద్ర తండ్రి భౌతికకాయానికి నివాళులర్పించిన కైలే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ప్రచార రథసారథి సురేంద్ర తండ్రి అనారోగ్యం కారణంతో మృతి చెందగా అనిల్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగం సురేష్, పలువు రు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్



**కోడూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కోడూరులో ప్రజా దర్బార్ నిర్వహించారు. కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 57 అర్జీలు సమర్పించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు ఆయా అర్జీలు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారాలు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఇంచార్జి తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, డీఈఈలు ఎం.రమేష్, పగడాల సురేష్, ఏఈఈలు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ సౌమ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కైలే

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెనుమత్స గ్రామ ఉప సర్పంచ్ గుర్విందపల్లి సౌమ్య అనారోగ్యం కారణంతో స్వర్గస్తులు కాగా పామర్రు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కైలా అనిల్ కుమార్ ఆమె పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, వాలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, కృష్ణాజిల్లా వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొరికిపూడి బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు జుజ్జువరపు శృతి, జుజ్జువరపు సందీప్, పరాస్ అబ్బాస్ అలీ, కొణతం రాధా రమేష్, బంద్రపల్లి నాగరాజు, చావల్, అనుదీప్ వర్మ, యార్లగడ్డ శివ, లోకం నరేష్, కుంపటి శ్రీను తదితరులు పాల్గొని సౌమ్య పార్ధివ దేహానికి నివాళులర్పించారు.

## శ్రీ కొండలమ్మ ఆలయంలో ఆంజనేయుడికి లక్ష తమలపాకుల పూజ



**గుడ్లవల్లేరు డిసెంబరు 04 మేజర్ న్యూస్ :** శ్రీకొండలమ్మ అమ్మవారి దేవస్థానంనకు దత్తత దేవస్థానము రెడ్డిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఉదయం గం.7.00 ల నుండి శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతములు పండ్ల రసములతో అభిషేకం లక్ష తమలపాకులతో అర్చన అనంతరం గం.9.00 ల నుండి హనుమద్వ్రతం కార్యక్రమం జరిగింది. రెడ్డిపాలెం పరిసర గ్రామముల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తమలపాకుల పూజ, హనుమద్వ్రతము లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ మునకు దేవస్థానము ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్య లు ముంగమ్ ఆంజనేయులు, వడ్లమూడి రవీంద్రబాబు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్ వగైరాలు, శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు పూజా కార్యక్రమాలు అనంతరం మంత్ర పుష్పము తీర్థ ప్రసాద వినియోగము జరిగినవి ఈ పూజా కార్యక్రమాలు శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం ముఖ్య అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ రుద్రపాక శివ సంతోష్ శర్మ బ్రహ్మత్వం లో పూజా కార్యక్రమములు జరిగినవని ఈఓ కొండలరావు తెలిపారు.

## కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఇకపై మీతో మీ ఎమ్మెల్యే నిర్వహణ



**పామర్రు మేజర్ న్యూస్ :** పార్టీ ఆదేశాల మేరకు ప్రతివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పామర్రు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించడంతోపాటు సాయంత్రం సమయంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో మీ ఎమ్మెల్యే మీతో... అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గురించి, సమస్యల గురించి, ప్రత్యేకంగా కార్యకర్తలకు ఉన్న వ్యక్తిగత సమస్యల గురించి, ఇంకేమన్నా సమస్యలు ఉన్నా నాలుగు గోడల మధ్య కూర్చొని సమస్యను పరిష్కరించుకోవడానికి చక్కగా ఉపయోగపడుతుంది అన్నారు. ఇది మంచి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఏదైతే ప్రజాదర్బార్ ప్రతి శుక్రవారం ఉదయం పూట, సాయంత్రం కార్యకర్తలతో మమేకమై చేసే ఈ కార్యక్రమం నిజంగా చాలా ఉపయోగపడుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ ప్రభుత్వం ఇదే రకంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నారన్నారు. సుపరిపాలనలో 18 నెలలు పూర్తి చేసుకున్న తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉత్సాహాన్ని సంతోషాన్ని ఆనందాన్ని అందిస్తాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయానికి సంబంధించి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి రైతుల పట్ల ఎంతటి విపక్ష ఉందో ఇక్కడ స్థానిక మాజీ శాసనసభ్యులు కూడా అలాగే ఉన్నారని, వీళ్లంతా ఎలా కోరుకుంటున్నారు అంటే రైతు ఇదే రకంగా హాలో లక్ష్మణా అని ఏడవాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతుల ఇబ్బంది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. సమస్య ఏమిటంటే చంద్రబాబు ధాన్యం డబ్బులు సకాలంలో గంటల్లో ఇచ్చేసరికి అందరూ కూడా ఏమి చేశారంటే రెండు మూడు నెలలు వెళ్లాల్సిన ప్రక్రియను ఒకేసారి చేయడంతో వచ్చిందన్నారు. ఒకవైపు తుఫాను హడావుడి రావడం కూడా రైతులు హడావుడి పడటానికి కారణమని పేర్కొన్నారు. దీంతో అందరికీ ఒకేసారి గోనె సంచులు, ఒకేసారి లారీల, డ్రైయర్లు కూడా డబల్ టైం తీసుకోవడం అంటే సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ ఒకవైపు అధికారులు మరోవైపు కింద సిబ్బంది ఉన్నత స్థాయిలో మంత్రులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు మరో రెండు రోజులలో ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. అలాగే రంగు మారిన ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మండలాల పార్టీల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వర రావు, రాజులపాటి శ్రీనివాసరావు, చలసాని రమేష్ చౌదరి, వీరపనేని శివరామ ప్రసాద్, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, జక్క శ్రీనివాసరావు, ఘంటాటా సురేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు కొసరాజు వెంకటేశ్వరరావు, నాదెళ్ళ సుబ్రహ్మణ్యం లతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల రూపురేఖలు మారుస్తున్న దాతలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కృష్ణవేణి స్కూల్ రోడ్డులోని అంగన్ వాడి స్కూల్ ఏరియాలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయుష్ హాస్పటల్ వారి సహకారంతో అంగన్‌వాడి స్కూల్‌లో నిర్మించనున్న టాయిలెట్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ బాలింతలకు పిల్లలకు, మంచి పౌషక ఆహారాన్ని తమ ప్రభుత్వం అంగన్ వాడీ స్కూల్స్‌ను ద్వారా అందచేస్తున్నామని తెలిపారు. బాలింతలకు మంచి ఆహారంతో పాటుగా వారికి అవసరమైన అన్ని రకాల పోషకాలు అందేలా ఆహార పదార్థాలను ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి అందచేస్తున్నామని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో పురుగులున్న ఆహార పదార్థాలను అందచేసేవారన్నారు. అంగన్‌వాడీ స్కూల్స్‌కు సౌకర్యాలు కల్పించడానికి పెద్ద మనస్సుతో ఆయుష్ ఆసుపత్రి వారు ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ.5 లక్షలను అందచేయడం సంతోషకరమని కొనియాడారు. కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయడానికి శ్రీరామ్ ఫైనాన్స్ వారు రూ.35 లక్షలను సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అందచేశారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మరో కార్పోరేషన్ పాఠశాల్లో ఒక ఎన్ఆర్ఐ డిజిటల్ బోర్డును అందచేశారని వెల్లడించారు. దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారుతున్నాయన్నారు.

విద్యాలయాల్లో వాతావరణాన్ని చక్కగా తీర్చిదిద్దడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి సహాయాలు మరికొంత మందికి స్ఫూర్తిదాయకంగా మారతాయన్నారు. పాఠశాలలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయుష్ ఆసుపత్రి మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ వై.రమేష్‌బాబు మాట్లాడుతూ పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని వైద్యులు కోరుకుంటారని పేర్కొన్నారు. అందువల్ల అందరూ పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ స్కూల్‌లో రూ.5 లక్షలతో టాయిలెట్స్‌ను నిర్మించనున్నామన్నారు. బాలింతలకు పోషక ఆహారాన్ని అందించడం వల్ల మంచి బాలలకు జన్మనిస్తారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, పౌరులు బలంగా ఉండాలని ప్రభుత్వం కోరుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని తాము ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ ఈ కార్యక్రమాన్ని చేసేందుకు అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, కర్ణ రమేష్‌బాబు, గద్దె రమేష్, గరికిపాటి బద్రి, యడ్లపల్లి నాగరాజు, కర్ణ కోటేశ్వరరావు, వీరంకి డాంగేకుమారి, రాధారపు యల్లబాబు, రేపాకుల ప్రసాద్, చెరుకూరి సాంబయ్య, జ్యోతి, ఫాతిమా, కెల్లా రమేష్, యార్లగడ్డ సందీప్, వెంకట్రావ్, బద్దిపూడి రాము, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగవంశం కార్పొరేషన్ డెవలప్మెంట్ ఛైర్మన్‌గా ఎరుబోతు రమణారావు

**చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు తిరిగి పునర్ వైభవం వచ్చింది**

**ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు తిరిగి పునర్ వైభవం వచ్చిందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఎల్లప్పు డు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది టిడిపి పార్టీ అని ఆయన గుర్తు చేశారు. గొల్లపూడి లోని బిసి భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మ న్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరి గింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెం ట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలను చట్టసభల్లోకి తీసుకువచ్చి ఎంతో గౌరవం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని చెప్పారు.. టిడిపి స్థాపించిన నాటి నుంచి బీసీలకు అండగా ఉందని గుర్తు చేశారు. నేడు అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కులాల అభివృద్ధికి టిడిపి బీజం వేసిందని ఆయన పేర్కొన్నారు.. అనేక పార్టీలు అధికారం చేపట్టిన బీసీలకు పూర్తిస్థాయిలో అండగా నిలవలేకపోయారని చెప్పారు.. చేతివృత్తులు చేసుకొనే వారికి అనేక పనిము ట్లు ఇచ్చి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బడ్జెట్ విడుదల, సబ్సిడీ రుణాలు ఇస్తున్నామని అన్నారు. బీసీలను ఆర్థికంగా నిల బెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పారు.. తమ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయ కులు ఏరుబోతు రమణారావుకు నాగవంశం కార్పొరేషన్ కు చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ తనయుడు గంట రవితేజ మాట్లాడుతూ టిడిపి అంటేనే బీసీల పార్టీ అని చెప్పారు. భీమిలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురికి నాగవంశం కార్పొరేషన్ లో డైరెక్టర్లగా నియమించటం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పారు.. తన ఉన్నతికి ఎంతో కృషిచేసిన ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామ్మోహన్రావు, సుజన చౌదరి లు చేసిన సహాయం ఎన్నటికీ మర్చిపోనన్నారు..తనకు అప్ప చెప్పిన ఈ బాధ్యతను ఎంతో చిత్తశుద్ధితో నెరవేరుస్తానని రాష్ట్ర నలుమూలల తిరిగి నాగవంశం కులంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు.. విజయవాడలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు పలుచోట్ల కళ్యాణ మండపాల నిర్మాణాలకు కృషి చేస్తానని అన్నారు..రాబోయే ఆదరణ త్రి లో సబ్సిడీ రుణాలు, అదేవిధంగా విదేశీ విద్యకు అవసరమైన రుణాలు ఇప్పించేందుకు సహాయం చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సయశక్తుల కృషిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## రెండు దేవాలయాల అభివృద్ధికి రూ.3.50కోట్లు మంజూరు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని రెండు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని శ్రీ ఏక రాత్రి ప్రసన్న మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.రెండున్నర కోట్లు, నాగాయలంకలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి రూ.కోటి నిధులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవదాయ ధర్మదాయ శాఖ ద్వారా ఆలయాల పునరుద్ధరణ పనులకు సర్వ శ్రేయోనిధి నుంచి ఈ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆయా గ్రామాల భక్తుల తరపున ధన్యవాదములు తెలిపారు.






## పండించిన పంటను అమ్ముకోవాలంటే ఇన్ని షరతులా ?

**నందిగామ గ్రామ సర్పంచ్ బొడ్డు చినబాబు ఆవేదన**

**పెడన, మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాలంటే ప్రభుత్వం ఇన్ని రకాల షరతులు పెట్టటం ఏమాత్రం సరి కాదని, ఒకపక్క ప్రకృతి ప్రకోపానికి రైతు విలవిల లాడుతుంటే మరోపక్క పండించిన ధాన్యాన్ని దాచుకోవటానికి చోటు లేక అమ్ముకుందామంటే ప్రభుత్వం అనేక రకాల షరతులు విధించడంతో తీవ్ర ఇబ్బందులకు గురై నష్టపోతున్నామని నందిగామ గ్రామ సర్పంచ్ బొడ్డు చినబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన పండించిన పంట ధాన్యం రాసి వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఐదు ఎకరాల భూమిని సాగు చేశానని ఐదు ఎకరాలలో బీపీటీ రకాన్ని పండించానని ఎంత తుఫాన్ వల్ల వెలవెలలాడుతుంటే మరోపక్క రాసిగా పోసిన ధాన్యాన్ని మిల్లర్లు కొనడం లేదని అన్నారు. కొంతమంది కొనడానికి వచ్చిన బస్తాకు 5 కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు కడతామని అనడంతో ఏం చేయాలో పాలు పోక ఆందోళన పరిస్థితుల్లో ఉన్నానన్నారు. ధాన్యంలో 15% మాత్రమే తేమ ఉందని ప్రభుత్వం కొనడానికి కూడా ఎటువంటి ఇబ్బంది లేదని అయినా ప్రభుత్వం కూడా స్పందించుకోవడంతో ఏం చేయాలో తెలవని దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను అధికార పార్టీ చెందిన సర్పంచి అయిన ముందు రైతు బిడ్డని ఒక రైతుని అని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## విచారణాధికారి పోస్టల్ ఇన్స్పెక్టర్‌పై పోస్ట్మాన్ దాడి....





**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన పోస్ట్మాన్ పోతురాజు వీర వసంతరావు పై అనేక అవినీతి అక్రమాలు పై అనేక ఫిర్యాదులు మేరకు విచారణ అధికారిగా పోస్టల్ ఇన్స్పెక్టర్ విష్ణు గురువారం విచారణ చేపట్టేందుకు వెళ్ళగా అతనిపై పోస్ట్మాన్ అతనితోపాటు తన బినామీగా వ్యవహరిస్తున్న శ్రీనివాసులు దాడి చేయడం జరిగిందని పోస్టల్ ఇన్స్పెక్టర్ విష్ణు తెలిపారు. అనంతరం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్మాన్‌గా విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ప్రభుత్వాన్ని మోసం చేయడమే కాకుండా తన స్థానంలో వేరే ఒకరిని అనధికారకంగా నియమించి అతని ద్వారా పోస్టల్ శాఖ ద్వారా జరుగు సేవా కార్యక్రమాలు నిర్వర్తించడం జరుగుతుందని దీనిపై ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టేందుకు వెళ్లగా నాపై దాడి చేసి పోస్టల్ శాఖ ఉత్తరాలను కూడా దౌర్జన్యంగా లాక్కొని వెళ్లడం జరిగిందని ఇతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోస్ట్మాన్ వీర వసంతరావుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోస్టల్ ఇన్స్పెక్టర్ విష్ణు తెలిపారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999